HICON SERIES

CLASS 3 TERM-1

# తెలుగు భారతి

LESSON 7






CLICK HERE TO ACTIVATE

LESSON

PART 2

# 7. తెలుగు విద్యార్థి



1. పట్టుబట్టి చదివి "బట్టీ" పెట్టుట గాదు
సారమెరిగి నీవు చదువ వలయు
అర్థమయ్యేనేని ఆపై కంఠత
సులభమౌను నీకు తెలుగుబిడ్డ !

**అర్థాలు :** బట్టీ = చూడకుండా చెప్పగలగడం; సారమెరిగి = భావము తెలుసుకొని; అర్థమయ్యేనేని = అర్థమైనట్లైతే; కంఠత = కంఠస్థము చేయుట; సులభమౌను = తేలిక అవుతుంది;

**తాత్పర్యం:** తెలుగు బిడ్డా ! పాఠాన్ని ఒకటికి పదిసార్లు చదివి బట్టీ పెట్టకూడదు. భావాన్ని తెలుసుకొని చదవాలి. అర్థమైనట్లైతే కంఠస్థము చేయడం చాలా సులభం అవుతుంది.

2. చదువురాని వాని జనులు మెచ్చరు సుమ్ము
చదువు నేర్చువాని జగము మెచ్చు
దేశ కాల గతులు తెలియగా వచ్చును
తెలియు మంచి చెడ్డ తెలుగుబిడ్డ !

**అర్థాలు :** జనులు = ప్రజలు; మెచ్చరు = మెచ్చుకోరు; నేర్చువాని = నేర్చుకొన్నవారిని; జగము = ప్రపంచం;
దేశకాలగతులు = ప్రపంచంలోని విషయాలు;

**తాత్పర్యం:** తెలుగు బిడ్డా ! చదవని వారిని ప్రజలు మెచ్చుకోరు. బాగా చదువుకున్నవారిని ప్రపంచమంతా మెచ్చుకొంటుంది. ప్రపంచంలో జరిగే మంచి చెడులను తెలుసుకోవచ్చును.

3. పుస్తకముల నీవు పూవు వోలెను చూడు
చింపబోకు మురికి చేయబోకు
పరుల పుస్తకమును ఎరువు తెచ్చితివేని
తిరిగి యిమ్ము వేగ తెలుగుబిడ్డ !

**అర్థాలు :** వోలెను = వలెను; చింపబోకు = చింపవద్దు; పరులు = ఇతరులు; ఎరువు = అప్పుగా; వేగ = తొందరగా;

**తాత్పర్యం:** తెలుగుబిడ్డా ! పుస్తకాలను పూవులవలె పూజించాలి. వాటిని చింపడం, అపరిశుభ్రం చేయడం మంచిది కాదు. ఇతరుల పుస్తకాలను తెచ్చినట్లైతే వాటిని తొందరగా తిరిగి ఇచ్చి వేయవలెను.

4. పాఠములు చదువక బడికి మానితి వేని
నిన్న చదువుతోడ నేటి చదువు
మన్ను గలిసిపోవు మరి కష్టమాపైన
తిరిగి చదువ నీకు తెలుగు బిడ్డ !

అర్థాలు : చదువక = చదవకుండా; మానితి వేని = మాని వేసినట్లైతే; నేటి = ఈ రోజు; మన్ను = మట్టి; తిరిగి = మరల;

తాత్పర్యం: తెలుగు బిడ్డా ! పాఠాలు రాలేదని బడిమానివేయకూడదు. నిన్నటి పాఠాలు, ఈ రోజు పాఠాలు మొత్తము కలిపి చదవడం చాలా కష్టమౌతుంది. తిరిగి ఆ పాఠాలన్నీ ఒక్కసారి చదవడం చాలా శ్రమతో కూడిన పని.

5. తెలియనంత మాత్ర దిగులేల ? వగపేల ?
తిరిగి తిరిగి చదువ తెలియగలదు
నడువ నడువ త్రోవ నలిగిపోకుండునా
దిగులు చెరుపుజేయు తెలుగుబిడ్డ !

అర్థాలు : దిగులు = విచారం, బాధ; వగపు = బాధ; త్రోవ = దారి, మార్గం; నలిగిపోకుండు = నలిగిపోతుంది;చెరుపు = చెడు;

తాత్పర్యం: తెలుగు బిడ్డా ! విషయం అర్థం కానంత మాత్రాన బాధపడవలసిన పనిలేదు. మళ్ళీ మళ్ళీ చదివితే అది తెలుస్తుంది. ఎట్లనగా రోజూ నడుస్తూంటే దారి అదే పడుతుంది కదా!




I. వ్యతిరేకపదాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| సులభం | × | కష్టం | మెచ్చురు | × | మెచ్చు |
| మంచి | × | చెడు | మురికి | × | శుభ్రం |
| వేగ | × | నెమ్మది | | | |

II. ఏకవచనం - బహువచనం

| | | | | | |
|---|---|---|---|---|---|
| గతి | - | గతులు | దేశము | - | దేశాలు |
| పుస్తకము | - | పుస్తకాలు | పాఠము | - | పాఠాలు |
| బడి | - | బళ్ళు | | | |

III. క్రింది ఖాళీలను పూరించండి.

1. సారమెరిగి నీవు ____________________ వలయు
2. ____________________ నేర్చు వాని జగముమెచ్చు
3. పుస్తకముల నీవు ____________________ వోలెను చూడు.
4. ____________________ గలిసిపోవు మరి కష్టమా పైన
5. దిగులు ____________________ జేయు తెలుగు బిడ్డ.

IV. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. కంఠస్థము చేయడం ఎప్పుడు సులభమౌతుంది ?
2. ఎలాంటి వారిని ప్రజలు మెచ్చు కొంటారు ?
3. పుస్తకాలను ఏవిధంగా చూడాలి ?
4. బడి మానితే కలిగే నష్టాలేవి ?
5. చదువు ఎప్పుడు వస్తుంది ?

## వ్యాకరణము

అచ్చులు 16 అవి : అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ

V. క్రింది పద్యాలను పూరించండి.

1. పాఠములు ............. తెలుగుబిడ్డ
2. పట్టుబట్టి ................ తెలుగుబిడ్డ
3. పుస్తకములు .............. తెలుగుబిడ్డ

VI. ఈ క్రింది పద్యములకు భావములు రాయండి.

1. చదువు రాని .................. తెలుగుబిడ్డ
2. తెలియనంత .................. తెలుగుబిడ్డ

VII. నీకు తెలిసిన కొన్ని సుభాషిత పద్యాలు వ్రాయుము.

VIII. ఈ క్రింది వాక్యాలకు సరైన సమాధానం క్రింద గీత గీయండి.

1. ఈ కాయలు గుత్తులు గుత్తులుగా కాస్తాయి. (చింత, ద్రాక్ష)
2. ఈ నీరు ఉప్పగా ఉంటుంది. (సముద్రం, నది)
3. ఈ నీరు చల్లదనంకోసం త్రాగుతారు. (కొబ్బరి, ముంజికాయ నీరు)